# విజన్‌లేని నాయకులతో జాగ్రత్త

- వనపర్తి వాసుల మనస్సులో నిండుగా బీఆర్ఎస్
- ప్రజల ఆత్మీయ పలుకే విజయానికి నాంది
- రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి తోడ్పాటునందించాలి
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- మార్నింగ్ వాకర్స్‌తో మంత్రి మాటముచ్చట
- 27వ వార్డులో జోరుగా ప్రచారం

వనపర్తి /వనపర్తి టౌన్, నవంబర్ 3 : ఎన్నికల సమయంలో విజన్‌లేని నాయకులు వస్తుంటారు.. వారితో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్, ఎకో పార్కు, వ్యాపార సముదాయాలు, 27వవార్డులో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికారప్రతినిధి వాకిటి శ్రీధర్, 27 వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మతో కలిసి శుక్రవారం ఎ న్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ వందేండ్ల భవిష్యత్ లక్ష్యంగా నియోజకవర్గానికి పునాదులు వేశామన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో వనపర్తిని దేశంలో వ్యవసాయ రంగంలో అగ్రస్థానంలో నిలపాలన్నదే తన ధ్యేయమన్నారు. ఇప్పటికే అనేక ఉన్నత కళాశాలలను నియోజకవర్గానికి తీసుకొచ్చామని, మళ్లీ ప్రభుత్వ ఏర్పాటుకాగానే పశువైద్యకళాశాల ఏర్పాటుకు కార్యాచరణ మొదలుపెట్టుకుందామన్నారు. నియోజవర్గంలో జరిగిన అభివృద్ధిని గు ర్తిం చి మరోసారి తోడుగా నిలివాలని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. వనపర్తి ప్రజల మనస్సులో నిండుగా బీఆర్ఎస్ ఉందని, వారి ఆత్మీయ పలుకే బీఆర్ఎస్ విజయానికి నాంది అని మంత్రి అన్నారు. అంతకుముందు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వాకర్స్‌తో మాట్లాడి, కొంత సేపు షటిల్ ఆడారు. అనంతరం రోడ్డు మార్గంలో టీ స్టాల్ వద్ద ఆగి కార్యకర్తలు, ప్రజలతో కలిసి టీ తాగారు. అదే విధంగా ఏకో పార్కులో కూడా వాకర్స్‌తో వాకింగ్, ఓపెన్ జిమ్‌లో కొంతసేపు వ్యాయామం చేశారు.


జిల్లా కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

### బీఆర్ఎస్‌లో చేరిన బీకే తండావాసులు

పట్టణ సమీపంలోని బీకే తండాకు చెందిన 30మంది కాంగ్రెస్ నాయకులు మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు నాయక్ ఆధ్వర్యంలో మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

### జిల్లా ఏర్పాటుతో మెరుగుపడిన ఉపాధి అవకాశాలు

వనపర్తి, నవంబర్ 3: జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని నాగవరం రోడ్డు మార్గంలోని భగీరథ విగ్రహం మొదలుకొని వివేకానంద చౌరస్తా, బస్టాండ్ వరకు ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, ఇతర నా యకులతో కలిసి నిర్వహిం చారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ ఉపాధి కోసం ఎక్కడికో వెళ్లే పరి స్థితుల నుంచి ఈప్రాంతంలోనే ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకొనే పరిస్థితికి మనం వచ్చామన్నారు. అంతకుముందు మంత్రి నిరంజన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు మార్గంలోని మటన్ దుకాణంలోకి వెళ్లి కొంత సేపు మటన్ కోసం వచ్చిన వారికి మటన్ కొట్టించి, కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు.

### బీఆర్ఎస్ వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు

వనపర్తి,నవంబర్ 3: బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో దాసరి జిల్లా అధ్యక్షుడు దాసరి పెద్ద రాముడు ఆధ్వర్యంలో పెబ్బేరు, గోపాల్‌పేట మండలాలకు చెందిన హోలియాదాసరి కులస్తులు, వనపర్తి పట్టణ మహిళా టైలర్స్ అసోసియేషన్ సభ్యులు మొత్తం 200మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఎక్కువ మంది గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. అనంతరం టైలర్స్ అసోసిషేయన్ మహిళలు మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మంత్రికి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఎన్నికలో మంత్రి నిరంజన్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి వార్డులో ప్రచారం నిర్వహించి అత్యధికంగా మహిళల ఓట్లు వేయిస్తామన్నారు.

### మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

గోపాల్‌పేట, నవంబర్ 3 : రేవల్లి మండలంలోని బండరావిపాకుల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ పార్టీకి చెందిన 50మంది శుక్రవారం జిల్లాకేంద్రంలోని మంత్రి నివాసంలో మంత్రి నిరంజన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న నిరంజన్‌రెడ్డిని మరో సారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో పూర్ణకంటి శివ, రాములు, మహేంద్రనాథ్, రాములు, సైదులు, లక్ష్మణ్, కురుమయ్య, రమేశ్, శివకుమార్, భాస్కర్, సురేశ్, సురేందర్‌రెడ్డి, పరశురాములు, శివయ్య, దొడ్డి రాములు, శేఖర్, నాగయ్య ఉన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, జలగం నారాయణ, మిద్దె శ్రీరాములు, గంగసాని రాజవర్ధన్‌రెడ్డి, సతేశ్వరం, మిద్దె రవి, మిద్దె నర్సింహ, ఉత్తస్వామి ఉన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, పట్టణ ఎన్నికల సమన్వయ కర్త అరుణ్‌ప్రకాశ్, ఆర్టీఏ డైరెక్టర్ ఆవుల రమేశ్, మీడియా సెల్ కన్వీనర్లు నందిమళ్ల, శ్యాం, అశోక్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు నర్సింహ, జిల్లా సీనియర్ నాయకులు రాములు యాదవ్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, మహేశ్, పాకనాటి కృష్ణ, కంచెరవి, సమద్, జంపన్న, నారాయణ, కృష్ణ ,నాగన్నయాదవ్, భాష్యనాయక్, పట్టణ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చిరెడ్డి, నాయకులు కోళ్ల వెంకటేశ్, బీచుపల్లియాదవ్, రవిచారి, గోనెల సహదేవుడు, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మురళి, రవి, బీరయ్య, ఇమ్రాన్, జహంగీర్, తిరుమల్, కృష్ణ, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, బీచుపల్లి, మునీకుమార్, సుభాశ్, సంతోష్,రాము,శివ పాల్గొన్నారు.

### 'నమస్తే' చదువుతూ..

నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రచారానికి జనం నీరాజనాలు పలుకుతున్నా రు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులు పట్టి, కుంకుమ తిలకం దిద్దారు. రామాలయం కాలనీ మహిళలు తమ ఇంటికి రావాలని కోరడంతో మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి పలకరించారు ఆ సమయంలో అక్కడ కనిపించిన నమస్తే తెలంగాణ దిన పత్రికను చదువుతూ కనిపించారు. జిల్లా కేంద్రంలోని రామాలయం మర్రికుంట కాలనీవాసులందరూ కారు గుర్తుకు ఓటు వేస్తామని మంత్రితో ముక్తకంఠంతో చెప్పారు..





-వనపర్తి ఫొటో జర్నలిస్టు, నవంబర్ 3

## ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు

వనపర్తి, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల, నోటీస్ బోర్డులో ప్రదర్శనతో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు సంబంధించి శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆర్వో కార్యాలయ నోటీస్ బోర్డులో ఎన్నికల గెజిట్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ వనపర్తి -78 అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ దాఖలుకు నవంబర్ 10 వతేదీ అవకాశం ఉందని ప్రక టించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ ఉంటుందన్నారు. ఆదివారం 5వ తేదీ సెలవు దినం కావడంతో నామినేషన్లు స్వీక రించబడవన్నారు. నవంబర్ 13వతేదీన ఉదయం 11 గంటల నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ వారి కార్యాలయం రూమ్ నెంబర్-6లో నామినేషన్ల పరిశీలన ఉంటుందని గెజిట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. నామినేషన్లు ఉపసంహరణ చేసుకునేవారు నవంబర్ 15వతేదీ మధ్యాహ్నం 3 గంటలోపు రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నవంబర్ 30వతేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారని గెజిట్‌లో పేర్కొనట్లు తెలిపారు.


ఎన్నికల నామినేషన్ గెజిట్‌ను నోటీస్ బోర్డులో పెట్టిస్తున్న ఆర్వో తిరుపతిరావు, పోలీసు అధికారులు


పాలెంలో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## పనిచేసేవారికేపట్టం కట్టాలి

- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు
- కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, నవంబర్ 3 : మంచి చేస్తున్న వారిని ఆదరిస్తే మరింత మేలు చూకూరుతుందని.. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే తిరిగి గోసపడడం ఖాయమని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కనిమెట్ట, పాతజంగమాయపల్లి, పాలెం, నిర్వేన్, రామానంతపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అన్ని విధాలుగా అన్యాయానికి గురయ్యారని, బీఆర్ఎస్ హయాంలోనే అభవృద్ధి సాధ్యమైందన్నారు. ఇటీవలే కర్ణాటక రాష్ట్రంలో ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు అధికారమిస్తే అధోగతి పాలు చేసిందన్నారు. కనీసం 5గంటలు కరెంటు ఇవ్వలేక చేతులెత్తేసిందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ప్రజలు, రైతాంగం తీవ్రంగా నష్టపోతారన్నారు. పేదల కడుపులు నింపాలని కేసీఆర్ పాటుపడుతున్నారని, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజల గుండెల్లో సీఎం కేసీఆర్ ఉన్నారన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. అనంతరం ఓ వృద్ధురాలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. మీరు ధైర్యంగా ముందుకెళ్లండి బిడ్డా.. మిమ్మల్ని గెలిపించే బాధ్యత మాదేనని కనమెట్టకు చెందిన వృద్ధురాలు గొల్ల కర్రెమ్మ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీను, బాలకృష్ణ, మిషేక్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కొండారెడ్డి, భీంరెడ్డి, రాణి, నిర్మలారెడ్డి, పద్మానెహ్రూ, జగన్, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల కార్యకర్తలు

## మన పథకాలు దేశానికేఆ దర్శం

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్,నవంబర్ 3 : తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కదిరేపాడుకు చెందిన 15మంది ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు శుక్రవారం కిష్టాపూర్‌లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గడకు చేరాయని, అవే మన విజయానికి నాంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ వెంకటయ్య నాయుడు, నాయకులు చంద్రశేఖర్‌నాయక్, చంద్రూనాయక్, వీరసాగర్, రామకృష్ణ ఉన్నారు.

### జూపల్లి మాటలకు ఎవరూ మోసపోవద్దు

కొల్లాపూర్, నవంబర్ 3 : మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పిన మాయమాటలకు నమ్మి తాను మోసపోయానని, మరెవ్వరూ ఆయన చెప్పే మాటలకు మోసపోవద్దని కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాష్‌రావు సమక్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్ తిరిగి బీఆర్ఎస్‌లోకి చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ భోజ్యానాయక్, రేకులపల్లి సర్పంచ్ లాల్‌సింగ్, మాజీ సర్పంచ్ డాక్యానాయక్, నార్లాపూర్ మాజీ ఎంపీటీసీ నిరంజన్‌నాయక్, ముక్కిడిగుండం సర్పంచ్ దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌యాదవ్ ఉన్నారు

### కొల్లాపూర్‌లో రెండు నామినేషన్లు దాఖలు

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం శుక్రవారం నోటిఫికేసన్ విడుదల చేసింది. దీంతో తొలి రోజున కొల్లాపూర్ అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్, బీజేపీ నుంచి ఇద్దరు అభ్యర్థులు ఒక సెట్ చొప్పున రెండు నామినేషన్ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్‌కు అందజేశారు. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి బీరం విజయ నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి అందజేశారు.